ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 24 అక్టోబరు, 2026 | పేజీలు : 08

సిఎంఆర్ఎఫ్‌తో బాధితులకు భరోసా



ప్రజాపక్షం/కమలాపూర్: హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ ప్రణవ్ బాబు చేతుల మీదుగా కమలాపూర్ మండలానికి సంబంధించిన 29 మంది లబ్ధిదారులకు రూ. 8,91,500 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ... పేద ప్రజల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధి కలిగిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సిఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలందరూ అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలసాని రమేష్, మాజీ ఎంపిపిలు మాట్ల రమేష్, తడక శ్రీకాంత్, పోడేటి బిక్షపతి, బొల్లం రాజిరెడ్డి, మొండెద్దుల నాగరాజు, పుల్ల శోభన్, నాంపల్లి ప్రభాకర్, మార్కెట్ డైరెక్టర్లు ఆకినపల్లి బిక్షపతి, జనగాని శివకృష్ణ, మిల్కూరి శ్రీనివాస్, గూడెపు మొగిలయ్య, నల్లాని సురేష్, గణేష్, బాలాపూర్ కనకరత్నం, తిప్పారపు యుగేందర్, బెజ్జంకి రాజు, వసంతా రావు తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వే వేగవంతం


కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

ప్రజాపక్షం/భీమదేవరపల్లి : భూముల రీ సర్వే ను వేగ వంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సర్వేయర్లను ఆదేశించారు. శుక్రవారం హను మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామంలో కొనసాగుతున్న భూ రీసర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రోవర్ ద్వారా భూముల రీ సర్వే చేస్తుండగా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఇప్పటివరకు గ్రామంలో ఎన్ని ఎకరాల భూమిని రీ సర్వే చేశారని, ఇంకా ఎన్ని ఎకరాల భూమిని రీ సర్వే చేయాల్సి ఉందనే వివరాలను భూములు కొలతలు శాఖ ఏడి నూర్ సింగ్, సర్వేయర్ విజయభాస్కర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే చేస్తుండగా పక్కన భూములు ఉన్న రైతులు ఉంటున్నారా అని కలెక్టర్ ఆరా తీశారు. రైతులు హద్దులు చూపిస్తున్నారా అని అడిగి తెలు సుకున్నారు. అదేవిధంగా రైతులు వేసిన వరి పంటను కలె క్టర్ పరిశీలించారు. గ్రామంలో ఏఏ పంటలు వేశారు, పంటలు ఏయే దశల్లో ఉన్నాయని స్థానిక రైతులను కలె క్టర్ అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయానికి ఎన్ని గంటల పాటు విద్యుత్ సరఫరా అవుతుందని ఏఈఈ లక్ష్మణ్ నాయక్ ను కలెక్టర్ అడిగారు. సబ్ స్టేషన్ పనులు, ఇతర మరమ్మతులు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. రబీ సీజన్ లో ఏఏ పంటలు వేయనున్నా రనే వివరాలను స్థానిక రైతులను, ఏఈఓ నాగరాజును కలెక్టర్ అడగగా జొవారు (జొన్న)పంట వేసుకుంటు న్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ భూ సమస్యల శాశ్వత పరి ష్కారానికి రీ సర్వే ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొ న్నారు. భూముల రీ సర్వే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో స్థానిక రైతులు సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తిరు మల, నాయబ్ తహసీల్దార్ సూర్య, ఇతర అధికారులతో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.



పెద్దకోడూరులో డిజె సౌండ్‌కు

కూలిన స్లాబ్ పైకప్పు



పలువురికి గాయాలు తప్పిన పెనుముప్పు



ప్రజాపక్షం/సిద్దిపేట: దుర్గా మాత నిమజ్జనంలో డిజె సౌండ్ ఒక భవనం స్లాబ్ పెచ్చులు కూలి కుటుంబ సభ్యులకు గాయలైన సంఘటన చిన్నకోడూరు మండలం పెద్దకోడూరులో శుక్రవారం తెల్లవారు జామున జరిగింది. ఈసంఘ టన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కోనింటి శ్రీహరి, భార్య పల్లవి, మనస్విత్, కూతుళ్లు వివేక, సాత్వీకలు రోజు మాదిరిగానే ఇంట్లో నిద్రిస్తున్నారు. దేవి నవరాత్రుల సందర్భంగా గ్రామంలో దుర్గ మాత నిమజ్జనం చేసే క్రమంలో డిజె ఏర్పాటు చేశారు. డిజె సౌండ్ శబ్దాలకు సమీపంలోని శ్రీహరికి చెందిన భవనం స్లాబ్ పెచ్చులు కూలి నిద్రిస్తున్న కుటుంబ సభ్యులపై పడ్డాయి. వెంటనే అప్రమత్తమైన వారు బయటకు పరుగు తీశారు.కుమరుడు మన స్విత్, కూతురు వివేకకు గాయాలు కావటంతో వెంటనే సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. అక్కడ నుండి కరీంనగర్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. శ్రీహరి దంపతులకు స్వల్ప గాయాలైనాయి. ఈఘట నలో పెనుప్రమాదం తప్పింది.

ముగిసిన జనాభా గణన

2027 రెండవ దశ శిక్షణ

అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు

ప్రజాపక్షం/ములుగు: జనాభా గణన 2027లో భాగంగా గణన బ్లాకులు, ఉప గణన బ్లాకులను పటిష్టంగా ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు సూచించారు. ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జనాభా గణన...2027 రెండవ దశకు సంబంధించి గణన బ్లాకులు, ఉపగణన బ్లాకుల ఏర్పాటుపై నిర్వహించిన రెండు రోజుల శిక్షణ తరగతులు శుక్రవారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి జిల్లా అదనపు కలె క్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జనాభా గణనలోకి 40 ప్రశ్నలు, స్వీయ గణన, సిఎంఎంఎస్ పోర్టల్‌పై అవగాహన కల్పించారు. హైదరాబాద్‌లోని జనాభా గణన సంచాలకుల కార్యాలయం నుండి వచ్చిన అధికారులు యువేందర్ బాబు, నాయుడు రెండు రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా, జిల్లా అదనపు కలె క్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్, ఆర్‌డిఓ కృష్ణవేణి, ఛార్జ్ అధికారులైన తహసీల్దార్లు, అదనపు ఛార్జ్ అధికారులపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ముఖ్య ప్రణాళిక అధికారి బి జవహర్‌లాల్, జిల్లా పంచా యతీ అధికారి వెంకయ్య, సిద్దార్థ రెడ్డి, గణాంక అధికారులు భూక్య లాల్ నాయక్, ఎం రమేష్ బాబు, ఈడిఎం దేవేందర్ పాల్గొన్నారు.



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు



ప్రజాపక్షం/హసన్ పర్తి : డివిఆర్ గార్డెన్స్ నందు వర్ధన్నపేట నియోజకవర్గ గ్రేటర్ వరంగల్ 55,56 డివిజన్ పరిధిలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక లకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియపై ముఖ్య నాయకులతో నిర్వహించిన సమీక్ష సమావే శంలో వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనస భ్యులు అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన గ్రాడ్యుయేట్స్ లను గుర్తించి, కొత్త ఓటరు నమోదులు పెద్ద సంఖ్యలో జరిగేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచిం చారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటరు నమో దుపై అవగాహన కల్పించి, నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఖమ్మంనల్గొండ పట్టభ ద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి మసూద్, 55వ డివిజన్ మాజీ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటే శ్వర్లు, డివిజన్ మాజీ అధ్యక్షులు అధికం రవీందర్, 56 డివిజన్ మాజీ కార్పొరేటర్ సిరంగి సునీల్ డివి జన్ల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్ట భద్రులంతా ఓటరు నమోదుకు దరఖాస్తు చేయాలి

ప్రజాపక్షం/వేలేరు: ఖమ్మం,నల్గొండ,వరంగల్ పట్టభద్రుల ఎమ్ఎల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హు లైన పట్టభద్రులంతా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని వేలేరు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ జడ్పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.శుక్రవారం సోడశపల్లిలోని జన గామ ఎంఎల్ఏ పల్ల రాజేశ్వర్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేషంలో మాట్లాడారు. డిగ్రీ పట్టా పొంది మూడేళ్లు పూర్తైన అర్హులు ఎమ్ఎల్సీ ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవా లని సూచిస్తూ కాంగ్రేస్ ప్రభుత్వ పాలనపై తమఅ భిప్రాయాన్ని ఓటుద్వారా తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో గుండ్లసాగర్ గ్రామస ర్పంచ్ మానస శివ, కొయ్యడ మహెందర్,శ్రీని వాస్, రాజు, తిరుపతి. విజేందర్‌రెడ్డి తదితర నాయ కులు పాల్గొన్నారు.

విద్యుత్ బకాయిల వసూళ్లపై దృష్టి పెట్టండి జిల్లా ఎస్ఎఒ శంకర్

ప్రజాపక్షం/జఫర్‌గడ్: స్టేషన్ ఘనపూర్ శుక్ర వారం పట్టణ కేంద్రంలోని విద్యుత్ సహాయ గణాంక అధికారి కార్యాలయంలో జనగాం జిల్లా సీనియర్ అకౌంట్స్ అధికారి (ఎస్ఏఓ) శంకర్, డిఈ బి.సారయ్యతో కలిసి డివిజన్ పరిధిలోని విద్యుత్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్ఏఓ శంకర్ మాట్లాడుతూ, పేరుకుపోయిన విద్యుత్ బకాయిల వసూళ్లపై దృష్టి సారించాలని అధికారులను ఆదే శించారు. నెల చివరి వారం మొదలు కావడంతో కేటాయించిన బకాయి వసూళ్ల లక్ష్యాన్ని సాధించ డానికి ఒక ప్రణాళికతో ప్రత్యేక బృందాల ద్వారా బకాయిలు రాబట్టాలని సూచించారు. విద్యుత్ వినియోగదారులు బకాయిలు లేకుండా విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి, ఘనపూర్ ఏడీఈలు పి.రణధీర్ రెడ్డి, బి.శ్రీధర్, ఏఏఓ యాఖూబ్ పాషా, చంద్రశేఖర్, పీఏ ప్రసాద్, ఏఈలు, సబ్‌ఇంజనీర్లు, జేఏఓలు తదితరులు పాల్గొన్నారు.

వైద్య చికిత్స కోసం సిఎం రిలీఫ్ ఫండ్‌తో భరోసా



ప్రజాపక్షం/కమలాపూర్: ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ, నియోజకవర్గ ప్రజల సమస్యల పరి ష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కమలాపూర్ మండలంలోని భీంపల్లి, కన్నూరు, గుండేడు, కమలాపూర్, మర్రిపల్లి గూడెం, శనిగరం, గోపాల్‌పూర్, గూనిపర్తి, అంబాల, గూడూరు, శంభునిపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదా రుల ఇళ్ళ వద్దకే వెళ్ళి నేరుగా సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ...అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్సల కోసం అధిక ఖర్చులు భరించలేక ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొంటున్న పేద, మధ్య తరగతి కుటుంబా లకు సిఎంఆర్ఎఫ్ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి అవసరాలను గుర్తించి, అర్హులైన లబ్ధిదారులకు సహాయం అందేలా కృషి చేయడం తన బాధ్యత అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబా లకు ఆర్థిక చేయూత అందించడం ద్వారా వైద్య చికి త్సల సమయంలో ఎదురయ్యే ఆర్థిక భారాన్ని కొంత వరకు తగ్గించేందుకు ఈ సాయం దోహదపడునుంద న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్ సంపత్ రావు, మాజీ జడ్పిటిసి నవీన్ కుమార్, ఇంద్రసేనా రెడ్డి, సత్య నారాయణ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ జావీద్, సర్పంచులు, వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి



ప్రజాపక్షం/ఎల్కతుర్తి : ఉపాధి హామీ పథకాన్ని యథా విధిగా కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం బి కే ఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయ డంలో పూర్తిస్థాయిలో వైఫల్యం చెందిందని విమర్శిం చారు.తెలంగాణ రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొం టున్న నేపథ్యంలో వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పిం చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గ్రామీణ వ్యవసాయ కూలీలకు ఏడాది పొడవునా పని కల్పించా లని, పని లేని సమయంలో బతుకుదెరువు కోసం ఇబ్బందులు పడుతున్న కూలీలను ఆదుకోవాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు పని కల్పించడంతోపాటు, కూలి గిట్టుబాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూలీలకు పనులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు. ఉపాధి హామీ పథకం కింద కూలీలకు సరైన పనిదినాలు కల్పించా లని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అను గుణంగా కూలి రేట్లను పెంచాలని కోరారు.ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ కూలీలకు మరింత ప్రయో జనకరంగా అమలు చేయాలని, గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం అమలులో ఉన్న సమస్య లను పరిష్కరించి, కూలీలకు న్యాయం చేయాలని ప్రభు త్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మునిగాల భిక్షపతి, జిల్లా నాయకులు రేణిగుంట్ల సాంబయ్య, బిల్కూరి తులసి రామ్ తదితరులు పాల్గొన్నారు.

బిసిల మద్దత్తు కోరిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్యే అభ్యర్థి



ప్రజాపక్షం/హనుమకొండ : హనుమకొండ నయీమ్ నగర్ లోని బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో జనసేన పార్టీ నుండి వరంగల్, ఖమ్మం, నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న డాక్టర్ గడల శ్రీనివాస్ రావు బిసి సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్య క్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ను కలసి ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్యే ఎలక్షన్స్ లో బిసి లందరు జన సేన పార్టీకి మద్దత్తు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రధాన పార్టీ లు అన్ని అగ్రవర్ణాలకు టికెట్ లు కేటాయిస్తున్నాయని, జనా భాలో 60 శాతం ఉన్న బిసి ల పట్ల అన్ని రాజకీయ పార్టీ లు చిన్న చూపు చూస్తున్నట్లు అని అభిప్రాయ పడ్డారు. తాను ఒక బిసి బిడ్డగా మీ ముందుకు వస్తున్నా నని, తనను ఆశీర్వదించాలని కోరారు. తదనంతరం వడ్లకోండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ మా నాయ కుడు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అభిప్రాయం ప్రకారం వరంగల్ ఉమ్మడి జిల్లా బిసి సంక్షేమ సంఘం నిర్ణయం ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర నాయకులు కరేట ప్రభాకర్ గౌడ్, మాధం పద్మజ దేవి, రాము యాదవ్, పృథ్వి, రామకృష్ణ, అక్షయ్, బిసి సంక్షేమ సంఘం నాయకులు గడ్డం రాజు, సాంబశి వుడు, నరేష్ యాదవ్, సతీష్ గౌడ్, సమ్మయ్య, సుమన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదును పకడ్బందీగా చేపట్టాలి



ప్రజాపక్షం/హనుమకొండ : పట్టభద్రుల ఓటరు నమో దును పకడ్బంధీగా చేపట్టాలని,క్షేత్రస్థాయిలో గ్రాడ్యు యేట్స్‌ను కలవాలని మాజీ పార్లమెంట్ సభ్యులు, ప్రణా ళికా సంఘం మాజీ ఉపాధక్ష్యులు, ఎమ్మెల్సీ ఎన్నికల వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.శుక్రవారం హనుమకొండలో జరిగిన బీఆర్ఎస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేట్స్ ఓటరు అధిక సంఖ్యలో నమోదు అయ్యేలా పార్టీ తరపున కృషి చేద్దామన్నారు.అక్టోబర్ 25న ఎస్వీ కన్వెన్షన్ హాల్ నందు ఉదయం 10 గంట లకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బీఎల్వోలు, ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్తలు, బాధ్యులు, సోషల్ మీడియా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి పార్టీ వరంగల్ పశ్చిమ నియోజక వర్గ ఇన్‌చార్జ్‌గా మాజీ ఎంపీ, బోయినపల్లి వినోద్ కుమార్ ను నియమించి సందర్భంగా శుక్రవారం హను మకొండ అలంకార్ కాకతీయ కాలనీలోని బోయినపల్లి వినోద్ కుమార్ నివాసంలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి అధ్యక్షత వరంగల్ పశ్చిమ నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మాజీ చైర్మన్ డాక్టర్ కే వాసుదేవ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కాలం చెల్లిన బియ్యం తిని మూడు గేదెల మృతి

ప్రజాపక్షం/ములుగు: కాలపరిమితి ముగిసిన బియ్యం తిని మూడు పాడి గేదెలు మృతి చెందగా, మరో రెండు అస్వస్థతకు గురైన ఘటన గోవిందరావుపేట మండలం మొద్దులగూడెంలో చోటు చేసుకుంది. ఈ ఘటనకు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ స్తులు కోరుతున్నారు. గ్రామంలోని రామకృష్ణ రైస్‌మిల్లు యాజ మాన్యం సుమారు 20 క్వింటాళ్ల కాలపరిమితి ముగిసిన బియ్యాన్ని గ్రామ శివారులో పారబోసినట్లు సమాచారం. మేత కోసం అటువైపు వెళ్ళిన ఓ రైతుకు చెందిన ఐదు పాడి గేదెలు ఆ బియ్యాన్ని తిన్నట్లు స్థానికులు త తెలిపారు. దీనితో మూడు గేదెలు మృతి చెందగా, మరో రెండు అస్వస్థతకు గురయ్యాయి. వాటిని పశువైద్యుల వద్దకు తీసుకె ళ్లగా ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపినట్లు సమాచారం. మృతి చెందిన ఒక్కో గేదెకు రూ.1.10 లక్షల చొప్పున పరిహారం చెల్లించేలా గ్రామంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అయితే పరిహారం చెల్లింపుతోనే బాధ్యత ముగుస్తుందా? ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదా? అని గ్రామ స్తులు ప్రశ్నిస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై సంబంధిత అధికారులు విచారణ జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

ఉద్యోగులను వేధింపులకు గురిచేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ఉమ్మడి వరంగల్ జిల్లా లోని కొంతమంది అధికారులు కలెక్టర్ల పేర్లు చెప్పి ఉద్యోగస్తులను అభద్ర తాభావానికి గురిచేస్తూ, అవమాన పరుస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఉమ్మడి వరంగల్ జిల్లా టీఎన్‌జిఓస్ యూనియన్ నేతలు నాంపల్లిలోని టిఎన్జివో కేంద్ర కార్యాలయంలో కేంద్ర సంఘం అధ్య క్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్ హుస్సేనీ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గాజే వేణుగోపాల్, జనగాం జిల్లా అధ్యక్షులు కాజా షరీఫ్, ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు, వారి కార్యదర్శులు మాట్లాడుతూ ఉద్యోగులకు వేధించే అధికారులపై తగిన చర్యలు తీసుకునేలా కేంద్ర నాయకత్వం ముఖ్య మంత్రి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. తదనం తరం టీఎన్ జిఓస్ నేతలు కేంద్ర సంఘ నాయకత్వానికి దసరా శుభా కాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు శ్యాంసుందర్, బైరి సోమయ్య, శ్రీనివాస్, నాగ రాజు, ప్రభాకర్ రావు, హోషీజ్ తదితరులు పాల్గొన్నారు.

చట్టవ్యతిరేక కార్యకలాపాలకు కేసులు నమోదు: ఎసై నరేష్

ప్రజాపక్షం/వేలేరు : వేలేరు మండలంలో అసాంఘిక కార్యలపాలతో పాటు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతోందని వేలేరు ఎసై దూదిమెట్ల నరేష్ ఓప్రకటనలో హెచ్చరించారు.మండలంలోని పలుగ్రామాలలో రోడ్ల ప్రక్కన,మండ లకేంద్రంలోని వైన్ షాపుల ముందు ఇతర బహిరం ప్రదేశాలలో మద్యం సేవించవద్దని సూచించారు. పైనిబందనలు ఉల్లంఘించిన వారిని న్యాయస్థానంలో హాజరు పరుస్తామని, అలాగే వాహనదా రులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వాహనాలు నడు పుతూ సెల్ ఫోన్ మాట్లాడడమే కాకుండా మైనర్లకు వాహనాలు ఇవ్వకూ డదని, రాంగ్ రూట్‌లో ప్రయాణించరాదని పేర్కొన్నారు. పతివాహానానికి నిబందనల ప్రకారం నంబర్ ప్లేట్ ఉండాలని స్పష్టం చేశారు.

ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఓటర్లుగా నమెదు చేసుకోవాలి

ప్రజాపక్షం/ వాజేడు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో శుక్రవారం ఎమ్మెల్సీ ఓటరు నమెదు కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అర్హులైన ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఓటర్లుగా తమ పేర్లను నమెదుచ చేసుకోవాలని బిఆర్ఎస్ వాజేడు మండల అధ్యక్షుడు పెనుమల్లు రామకృష్ణారెడ్డి కోరారు. ఆయన ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఓటరు నమోదు కోసం అవసరమైన పారం18ను అందజేశారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులందరూ ఎమ్మెల్సీ ఓట రుగా నమెదు చేసుకుని, ప్రజాస్వామ్య ప్రక్రియలో తమ ఓటు హక్కును వినియెగించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరబోయిన శ్రీకాంత్, సెగ్గం ప్రశాంత్ ,కల్లూరి సతీష్ ,యాలం రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఓటరుగా నమోదు చేసుకోవాలి

ప్రజాపక్షం/చిట్యాల: ఖమ్మం...నల్గొండ..వరంగల్ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని బిజెపి చిట్యాల మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ కోరారు. 2023 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తి చేసిన అర్హులు ఎంఎల్‌సి ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని, అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ముందుగా ఓటరుగా నమోదు కావాలని ఆయన పేర్కొన్నారు. ఇందు కోసం నిర్ణీత గడువులోగా ఫారం..18 ద్వారా లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని బుర్ర వెంకటేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

జాతీయ స్థాయి కబడ్డీకి ఎంపికైన సాత్విక శ్రీని



ప్రజాపక్షం/చిట్యాలఃమండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుకున్న చిట్యాల విద్యార్థిని ఎం సాత్విక శ్రీని జాతీయ స్థాయికి ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం వెన్నెల, పిఈటి కె శారదలు తెలిపారు. ఈ నెల 12 నుండి 13 వరకు నంగారెడ్డి జిల్లాలో జరిగిన అండర్ 19 జూనియర్ కళాశాల కబడ్డీ ఛాంపియన్‌షిప్ రాష్ట్రస్థాయిలో ఎన్జిఎఫ్ఐ స్టేట్ మీట్‌లో వరంగల్ నుండి కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకొని కర్ణాటక రాష్ట్రంలోని హవేరి..8 ప్రాంతంలో జాతీయ స్థాయిలో ఆడుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సాత్విక శ్రీని కళాశాల ప్రిన్సిపాల్ గొల్కొండ బిక్షపతి, వైస్ ప్రిన్సిపల్ ఎస్ మాలతి లత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ కె శారద, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రజల ప్రభుత్వం



ప్రజాపక్షం/గూడూరు: కాంగ్రెస్ ప్రభుత్వం పేదల బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసే నిజమైన ప్రజా ప్రభుత్వమని బొద్దుగొండ గ్రామ సర్పంచ్ బండి కిష్ణ అన్నారు.బొద్దుగొండ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలని నుండి గొల్ల గూడెం వరకు నూతనంగా 5 లక్షలతో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులను సర్పంచ్ బండి కృష్ణి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి మౌలిక వసతుల కల్పనకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో కుల మత వర్గాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం సంక్షేమ ఫలాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈసం అపర్ణ వార్డు సభ్యులు పంచాయతీకార్యదర్శి సప్న గ్రామ పెద్దలు ఆధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వారసత్వ సంపద పరిరక్షణలో యువత భాగస్వాములు కావాలి



ప్రజాపక్షం/వెంకటాపూర్ : చరిత్ర, సంస్కృతి, వారసత్వ సంపదపై యువత అవగాహన పెంచుకొని, వాటి ప్రాధాన్యాన్ని ఇతరులకు తెలియజేయాలని సమ్మక్క సారలమ్మ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ ఉపకులపతి శ్రీనివాస్ సూచించారు.తెలంగాణ పర్యాటక శాఖ సౌజన్యంతో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రామప్పలో నిర్వహిస్తున్న ప్రపంచ వారసత్వ స్వచ్ఛంద సేవా శిబిరం–2026 కార్యక్రమానికి శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా పర్యాటక సోదల్ అధికారి డాక్టర్ ఎ. ధర్మానాయక్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. దేశంలోని 10 రాష్ట్రాలకు చెందిన 35 మంది స్వచ్ఛంద సేవకులు ఈ 12 రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా ఉపకులపతి శ్రీనివాస్ మాట్లాడుతూ, పర్యాటకం, సంస్కృతి, వారసత్వం, భూగర్భ శాస్త్రం వంటి పలు అంశాలను తెలుసుకునేందుకు ఈ శిబిరం విద్యార్థులకు ఉపయోగపడుతుందని అన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నేర్చుకున్న విషయాలను ఇతరులతో పంచుకోవాలని సూచించారు. చారిత్రక ప్రదేశాల విశిష్టతను విస్తృతంగా ప్రచారం చేస్తూ, వారసత్వ సంపద పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.జిల్లా పర్యాటక సోదల్ అధికారి డాక్టర్ ఎ. ధర్మానాయక్ మాట్లాడుతూ, శిబిరం నిర్వహణకు పర్యాటక శాఖ తరపున అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు. పర్యాటక పోలీసుల ద్వారా భద్రత కల్పిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాండురంగారావు శ్రీధర్ రావు, భార్గవ్, ప్రదీప్ బాబు, పర్యాటక శాఖ సహాయ పర్యాటక ప్రోత్సాహక అధికారి డాక్టర్ కుసుమ సూర్యకిరణ్, ఆలయ పూజారులు హరీష్ శర్మ, ఉమాశంకర్,, పర్యాటక మార్గదర్శకులు గోరంటల విజయ్ కుమార్, పర్యాటక శాఖ పోలిసులు, శ్రీనివాస్, శ్రీకాంత్, దశరథ్, పర్యాటక సిబ్బంది, దేవస్థానం సిబ్బంది, పురావస్తు శాఖ సిబ్బంది, , వివిధ రాష్ట్రాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ పనితీరుపై విద్యార్థులకు అవగాహన



ప్రజాపక్షం/టేకుమట్ల: పోలీసుల విధులు, బాధ్యతలు, పోలీస్‌స్టేషన్ పనితీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జి అమూల్య పోలీస్‌శాఖ పనితీరు, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ఫిర్యాదుల స్వీకరణ, కేసుల దర్యాప్తు తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. మహిళలు, బాలల రక్షణకు తీసుకుంటున్న చర్యలతో పాటు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని తెలియజేశారు. పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించే రికార్డులు, సిబ్బంది విధులు, ప్రజలకు అందించే సేవల గురించి వివరించారు. చట్టాల పట్ల గౌరవం కలిగి ఉండాలని, క్రమశిక్షణతో మెలగాలని, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. పోలీస్‌శాఖ విధులపై అవగాహన పెంపొందించడం, ప్రజలకు, పోలీసులకు మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడం ఓపెన్ హౌస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఎస్ఐ అమూల్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి



ప్రజాపక్షం/భూపాలపల్లి: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో మార్నింగ్ వాకింగ్‌కు వచ్చిన ప్రజలను ఆయన ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరించి, అర్హులైన పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని అవగాహన కల్పించారు. అనంతరం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 7వ, 26వ వార్డుల పరిధిలోని టి2 క్వార్టర్స్, 5వ వార్డు కృష్ణ కాలనీ, 24వ వార్డు కార్ల్ మార్క్స్ కాలనీలలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను, ఆయా కుటుంబాల్లోని పట్టభద్రులను కలిసి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై వివరించారు. ఓటరు నమోదుకు అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓట్ల రీ రిజిస్ట్రేషన్ పేరిట పాలకుల కుట్రలు తిప్పికొట్టాలి



ప్రజాపక్షం/గూడూరు: పట్టభద్రుల శాసన మండలి (గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ) ఎన్నికల ప్రక్రియలో ప్రభుత్వ యంత్రాంగం అవలంబిస్తున్న వైఖరిపై మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) ఎంసీపీఐ(యు) కేంద్ర కమిటి సభ్యుడు పానుగంటి నర్సయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు గతంలోనే అర్హత పోంది ఓటు నమోదు చేసుకున్న గ్రాడ్యుయేట్లను మళ్లీ పత్రాల సమర్పణ పేరిట తిప్పించడం వారిని ఓటు హక్కుకు దూరం చేసే బూర్జువా పాలకుల పరోక్ష కుట్రగా ఆయన అభివర్ణించారు. గతంలో నమోదైన పట్టభద్రుల ఓట్లను యథావిధిగా కొనసాగిస్తూ కొత్తగా డీగ్రీ పూర్తి చేసుకున్న అర్హులైన యువతను మాత్రమే కొత్తగా నమోదు చేసే సరళమైన విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారుల చుట్టూ కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేయిస్తూ విద్యావంతులను మానసికంగా వేధించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని విమర్శించారు.

మండలిని అవినీతికి అడ్డాగా మార్చిన పాత ఎమ్మెల్సీలు: గతంలో పట్టభద్రుల ప్రతినిధులు గెలిచిన ఎమ్మెల్సీలు నిరుద్యోగ సమస్యలు విద్యారంగ సంక్షోభం ప్రైవేటీకరణ దోపిడిపై నోరు మెదపకుండా కేవలం అవినీతి అక్రమార్జనకే ప్రాధాన్యమిచ్చారని నర్సయ్య మండిపడ్డారు. ఈసారి ఎన్నికల్లో అలాంటి అక్రమార్కులకు స్థానం లేకుండా విద్యావంతులు నిరుద్యోగుల హక్కుల కోసం పోరాడే ప్రజాపక్ష శక్తులు భారి మెజారిటితో విజయం సాధించి పాలకుల గుండెల్లో నిద్రపోవాలని ఆకాంక్షించారు. ఈనెలలోనే తమ పార్టీ వైఖరిని అధికారికంగా ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కార్మిక ఉద్యోగ విద్యార్థి ఉద్యమాల లక్ష్యాలకు అనుగుణంగా ఎంసీపీఐ(యు) సోంత అభ్యర్థిని బరిలోకి దింపాలా? లేక ప్రజాపోరాటాల్లో కలిసివచ్చే ప్రత్యామ్నాయ శక్తులకు మద్దతు ఇవ్వాలా? అనే విషయంపై పార్టీ కేంద్ర కమిటి నిర్ణయానికి కట్టుబడి కార్యాచరణ రూపొందిస్తామని ఆయన తెలిపారు.

అనుమతులు లేకుండా వాగులో ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు



ప్రజాపక్షం/లింగాలఘణపురం: అనుమతులు లేకుండా వాగులో నుండి ఇసుకను తరలిస్తే కఠినమైన చర్యలు తప్పవని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే.కిషోర్ గ్రామ పెద్దమనుషులకు, ట్రాక్టర్ యజమానులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ లో మండలంలోని చీటూరు గ్రామానికి చెందిన, ట్రాక్టర్ యజమానులకు గ్రామ పెద్ద మనుషులకు, ఎస్ఐ కిషోర్ సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వాగులో నుండి ఇసుకను, తవ్వడం గాని, ప్రయత్నించినట్లయితే, చట్టానికి విరుద్ధంగా పని చేస్తే, వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు. వాగులో ఏ ఒక్క ట్రాక్టర్ కనపడిన డాక్టర్ యజమాని పై కేసు ట్రాక్టర్ ను సీ చేయబడుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ బర్ల గణేష్, మాజీ సర్పంచ్ ఐల మల్లేష్, గ్రామ పెద్ద మనుషులు ట్రాక్టర్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు

ప్రజాపక్షం/పాలకుర్తి: జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని మంచుప్పల గ్రామంలో ఈ నెల 20న దసరా ఉత్సవాల సందర్భంగా దళితులు, బీసీ కులాల మధ్య జరిగిన ఘర్షణలో పలువురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. శుక్రవారం వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య మంచుప్పల గ్రామంలో జరిగిన ఘటన స్థలాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా కొంత మంది సాక్షులను విచారించారు. గ్రామంలోని దళిత సామాజిక వర్గానికి చెందిన వారిని అదే గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు దళితులను కులం పేరుతో దూషించి, బీరు సీసాలు, కర్రలతో విచక్షణ రహితంగా దాడికి పాల్పడి తీవ్రంగా గాయపరిచిన ఘటనపై ఇరు వర్గాలను విచారించారు.

పారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక

ప్రజాపక్షం/తరిగొప్పుల: ముదిరాజ్ సంఘం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. చైర్మన్ గ పండుగ కనకయ్య,, వైస్ చైర్మన్ సుంకరి కనకరాజు, కార్యదర్శి కల కుంట్ల సమ్మరాజు, డైరెక్టర్లుగా పండుగ శ్రీకాంత్ సుంకరి వెంకటేష్ చిలువేరు రాజశేఖర్ సుంకరి బాలరాజు కలకుంట్ల రాజేందర్ మాద రబోయిన కనుకయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ ఇన్చార్జి చిలువేరు లింగం, మహాసభ అధ్యక్షులు సుంకరి నరసింహులు, ఉప సర్పంచ్ చిలువేరు మహేందర్, కలకుంట్ల రాజు, మాజీ చైర్మన్ చిలువేరు ఉప్పలయ్య, చిలువేరు సంపత్, దండబోయిన రాములు, చిలువేరు సతీష్, కలకుంట రాజు, సుంకరి రవి, సుంకర ఉప్పలయ్య, కలకుంట రాకేష్, దండ బోయిన శేఖర్, కలకుంట్ల బాపురాజు, ముదిరాజ్ సంఘం పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది.

బాధిత కుటుంబానికి పరామర్శ

ప్రజాపక్షం/మంగపేట: మంగపేట మండలంలోని అఖినపల్లి మల్లారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సహకార సంఘం డైరెక్టర్ యలగొండ పెద్దలక్ష్మయ్య కుమార్తె సంగీత అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క తనయుడైన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కుంజా సూర్య కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సంగీత నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పిస్తూ ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుంజా సూర్య అందజేశారు. ఈ పరామర్శలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు జాతీయ స్పైసెస్ బోర్డ్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివ రెడ్డి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయ్యోరి యాసయ్య ములుగు మార్కెట్ కమిటీ సభ్యులు కొమురం బాలన్న, లక్కీ వెంకన్న, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సభ్యులు మురుకుట్ల నరేందర్, యువజన కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భరత్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొంకతి సాంబశివరావు, టి కొత్తగూడెం ఉప సర్పంచ్ చెట్టిపెల్లి ప్రసాద్, గద్దల సాయి, తాలూక సంపత్, బోడ బొరయ్య, లంజపెల్లి కిరణ్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/రాయపరి: ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రాపాక పద్మబ్రహ్మచారి అన్నారు. శుక్రవారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణంలో హన్మకొండ శరత్ మాక్స్ విజయ్ ఐ హాస్పటల్ వారిచే ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 60 మందికి కంటి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేందర్, రాపాక ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్యవైశ్య సంఘం పరామర్శ

ప్రజాపక్షం/నెక్కొండ: నెక్కొండ మండలం అలంకానిపేట గ్రామానికి చెందిన సూరం వెంకట్రామ్ నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో నెక్కొండ మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆయన స్వగృహానికి వెళ్ళి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుమారులు సూరం దామోదర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి రాజుతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తాటిపల్లి శివకుమార్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దొడ్డ విజయ్, కోశాధికారి దొడ్డ నాగేష్, మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి భూపతి వీరన్న, అలంకానిపేట మాజీ సర్పంచ్ భర్త మాదాసు రవి, సూరం రామకృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండ నూతన ఎస్ఐకి ఘన సన్మానం



ప్రజాపక్షం/దుగ్గొండ: మహేందర్ రెడ్డిని శుక్రవారం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రేకంపల్లి గ్రామ పెద్దలతో కలిసి ఎస్ఐ మహేందర్ రెడ్డికి పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ పొన్నం మొగిలి మాట్లాడుతూ, దుగ్గొండ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల సమస్యల పరిష్కారానికి నూతన ఎస్ఐ సేవలు అందించాలని ఆకాంక్షించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరిస్తూ, ప్రజలకు రక్షణగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రంపిన చిరంజీవ రావు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ షానబోయిన నరసింహస్వామి మండల బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంద శ్రీనివాస్, మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు సొల్లేటి కొమరారెడ్డి, గ్రామ వార్డు మెంబర్ ఇజ్జగిరి రాజన్న, గ్రామ సీనియర్ నాయకులు కొత్త పెళ్లి యాదగిరి పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయాలి

కాశిబుగ్గలో రైతు సంఘాల నిరసన



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియను రద్దు చేయాలని, కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ పదవి నుండి తొలగించాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు శుక్రవారం వరంగల్ కాశిబుగ్గ కూడిలిలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జ్ఞానేష్‌కుమార్ చిత్రపటాలను దహనం చేశారు. ఎస్‌కెఎం జిల్లా కన్వీనర్ కుసుంబ బాబురావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఎస్ఐఆర్ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. దేశవ్యాప్తంగా సుమారు 13.5 కోట్ల మంది, తెలంగాణలో 80 లక్షల మంది ఓటర్లను తొలగించే ప్రక్రియ సాగుతోందని పేర్కొన్నారు. ఈ చర్యలతో రాజ్యాంగ కల్పించిన ఓటు హక్కుకు భంగం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం ఉద్యమిస్తున్న వారిపై నిర్బంధాన్ని ఆపాలని, ఎన్నికల ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా చూడాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేసి, జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థులు, యువకులు, రైతులు, ప్రజలను కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్, నాయకులు రాచర్ల బాలరాజు, వల్లందాస్ కుమార్, సింగతి సాంబయ్య, జక్కుల తిరుపతి, మైదంపాని, బండి వెంకటేశ్వర్లు, ఐతం నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై కాంగ్రెస్ అవగాహన



ప్రజాపక్షం/ఖానాపురం: వరంగల్..ఖమ్మం..నల్గొండ పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఇందులో భాగంగా శుక్రవారం ఖానాపురం మండలం మనుబోతులగడ్డ గ్రామంలో ఏఎంసి వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, మండల కోఆర్డినేటర్ కోడి మల్లేష్ ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని పట్టభద్రులను కలిసి నమోదుపై అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో పట్టభద్రుల గొంతుకను బలంగా వినిపించేందుకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఎంఎల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని నాయకులు సూచించారు. పట్టభద్రులు, కాంగ్రెస్ కార్యకర్తలు, యువజన నాయకులు ఈ ప్రక్రియలో చురుగ్గా పాల్గొని అర్హులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్సీ కోఆర్డినేటర్ కోడి మల్లేష్, వార్డు సభ్యుడు చలిగంటి మల్లేష్, సొసైటీ డైరెక్టర్ వెంకన్న, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కమాలుద్దీన్, గ్రామ కోఆర్డినేటర్ తేజావత్ మీట్య, ఎద్దు మహేందర్, ఆబోతు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

భూ రీసర్వే పనులను పరిశీలించిన ఆర్డీఓ ,తహశీల్దార్



ప్రజాపక్షం/ వరంగల్: వరంగల్ జిల్లాలో భూ రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని పరిశీలిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం వరంగల్ ఆర్డీఓ నుమ, వరంగల్ తహశీల్దార్ శ్రీకాంత్‌లు కొత్తపేట గ్రామాన్ని సందర్శించి అక్కడ చేపడుతున్న భూరీ సర్వే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో రీసర్వే ప్రక్రియ కొనసాగుతున్న తీరును, ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి భూములకు సంబంధించిన వివరాల సేకరణ, భూ సరిహద్దుల గుర్తింపు, రీసర్వేకు సంబంధించిన ఇతర అంశాలను ప్రస్తుత పరిస్థితిని రైతుల నుంచి తెలుసుకున్నారు. భూ రీసర్వే ద్వారా భూముల వివరాలను స్పష్టంగా నమోదు చేయడంతో పాటు భూ సరిహద్దుల విషయంలో పారదర్శకతను పెంపొందించేందుకు అవకాశం ఉంటుంది. భూ రికార్డుల్లో స్పష్టత తీసుకురావడం, భవిష్యత్తులో భూ సంబంధిత వివాదాలకు అవకాశం లేకుండా చూడటం ఈ ప్రక్రియ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ రిసర్వేలో ఆర్డీవో వెంట రెవెన్యూ, లాడ్ సర్వే రికార్డ్స్ అధికారులు, సర్వేయర్లు రైతులు ఉన్నారు.

కరువును ఎదుర్కోవడానికి రైతాంగాన్ని సమన్వయం చేసుకోవాలి

రైతు సంఘం మండల కార్యదర్శి మామిండ్ల అయిలయ్య



ప్రజాపక్షం/ నల్లబెల్లి: ఎల్ నినో వలన ఏర్పడిన కరువు పరిస్థితులతో రైతాంగం వేసిన ఆహార వాణిజ్య పంటల విస్తీర్ణం తగ్గినప్పటికీ, ఇతర పంటలతో పోల్చితే ఇప్పటివరకు పత్తి కొంత దిగుబడి ఉన్నప్పటికీ ఓవరాల్ గా రైతాంగం పరిస్థితి అయోమయంలో పడిందనీ రైతు సంఘం మండల కార్యదర్శి మామిండ్ల పెద్ద ఐలయ్య అన్నారు. బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి చీకటి ప్రకాష్, మండల కార్యదర్శి కడియాల క్రాంతి కుమార్, సిపిఐ మండల కార్యదర్శి పరికి కోర్నేలులతో కలిసి నల్లబెల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అయిలయ్య మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులలో వేసిన వరిపైర్లు సాగునీరు అందక పోవడంతో మచ్చింపుల శివారు లెంకపెల్లి రైతులు సోనబోయిన సుధాకర్ కు చెందిన ఆరుఎకరాలు, గడల చేరాలు నాలుగు ఎకరాలు, గడల మల్లయ్య ఎకరం, గాదం రవి ఎకరం, నానెబోయిన రాజాలు ఎకరం, గాదం శంకర్ ఎకరం సర్వెనెంబర్లు 441438 లలో ఉన్న 12 ఎకరాల వరి పైరు పొట్టకు వచ్చి నీరు అందక ఎండిపోయిందన్నారు. బోర్లు బావులు కింద వేసిన వారి పైర్లు మాత్రమే కొంత ఆశాజనకంగా ఉన్నాయన్నారు. ముచ్చింపుల మాటులో మోటార్ల ద్వారా నీళ్ళు పంపింగ్ చేద్దామన్నా మాటులో కూడా భూగర్భ జలాలు అడుగంటి పోయాయన్నారు. ఎకరానికి ఒక్కంటికి ఇప్పటివరకు రూ. 25 వేల చొప్పున పెట్టుబడి ఖర్చులు అయ్యాయనీ రైతులు వాపోయారన్నారు. సాగునీటితో పాటు తాగునీరు, పశుగ్రాసం వంటి సమస్యలను అధిగమించడానికి ప్రభుత్వం, సంబంధిత అధికారులు రైతాంగాన్ని సమన్వయం చేస్తూనే , బ్యాంకు, సహకార సంస్థల ద్వారా ఋణాలను సరళతరం చేయాలన్నారు. ప్రభుత్వం చెప్పిన విధంగా ఋణమాఫీ అందరికీ కాకపోవడంతో మండలంలో వందలాది మంది రైతులకు లీగల్ నోటీసులు పంపించారన్నారు. ఈ ఋణాలను మొత్తం మాఫీ చేయాలన్నారు.

ఎంఎల్సీ ఎన్నికలకు బిఆర్ఎస్ సన్నద్ధం

నర్సంపేట, భూపాలపల్లి ఇన్‌చార్జులుగా పోచంపల్లి, రామస్వామి నాయక్



ప్రజాపక్షం/ఖానాపురం: పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గాల వారీగా ముఖ్య నేతలకు బాధ్యతలు అప్పగించింది. నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జిగా పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జిగా మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామి నాయక్‌ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ నియమించారు. ఎంఎల్సీ ఎన్నికల్లో పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం, పట్టభద్రులను కలిసి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించడం, ఎన్నికల ప్రచారాన్ని పటిష్టంగా నిర్వహించడం వంటి బాధ్యతలను వీరికి అప్పగించారు. నియోజకవర్గాల పరిధిలోని గ్రామాలు, తండాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల వ్యూహాలను అమలు చేయాలని కేటిఆర్ సూచించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ నియామకాలపై బిఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

భువనేశ్వర్‌లో జాతీయ పట్టణ సదస్సుకు కమిషనర్ వెంకన్న

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లో అక్టోబర్ 24, 25 తేదీల్లో నిర్వహించనున్న 2వ జాతీయ పట్టణ సదస్సు 2026కు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి వెంకన్న హాజరుకానున్నారు. రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ కమిషనర్, డైరెక్టర్ డాక్టర్ టి శ్రీదేవి ఆయనను సదస్సుకు నామినేట్ చేశారు. ఈ సదస్సులో తెలంగాణలోని వివిధ మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొననున్నారు. పట్టణాభివృద్ధి, నీటి నిర్వహణ, వ్యర్థాల నియంత్రణ, మౌళిక సదుపాయాలు, మెరుగైన పౌర సేవలపై జరిగే చర్చలు వరంగల్ నగర అభివృద్ధికి ఉపయోగపడనున్నాయి.

ముదిరాజ్‌లను బిసిఏలో కలపొద్దు



ప్రజాపక్షం/ నర్సంపేట : ముదిరాజ్‌లను బిసి ఏలో కలపొద్దని గంగపుత్ర సంఘం జిల్లా నాయకులు అంకాలసాంబయ్య,మల్లికార్జున్, శ్రీనివాస్, జీజుల సాగర్‌లు డిమాండ్ చేశారు. పట్టణ గంగపుత్ర సంఘం నర్సంపేట నందు శుక్రవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన బీసీ ఏ కులాలలలో ముదిరాజులను కలుపడంకోసం ప్రయత్నం చేస్తున్నాం అనే ప్రకటనను గంగపుత్రులు తీవ్రంగా ఖండించారు. బిసి ఏ లోని 57 కులాలలకు ద్రోహం చేయడాన్ని వ్యతిరేకించారు. తక్షణమే ప్రభుత్వం ఈ చర్యను విరమి చూసుకోవాలి అని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా బిసి ఏ కులాలు తమ ఉనికి కాపాడుకోవటానికి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యంచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కపరబోయిన రమేష్, చెన్నబోయిన రామదాసు, వీరస్వామి, దుర్గస్వామి, ఎర్రబోయిన రాజశేఖర్, ప్రశాంత్, ఎర్రబోయిన కిషన్ తదితరులు పాల్గొన్నారు

ఓటు హక్కుపై అవగాహన ఏది?

ప్రజాపక్షం/నెక్కొండ: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన ఆయుధం, కానీ పట్టభద్రుల ఓటరు నమోదుపై అవగాహన లేకపోవడం, ఓటు వేసే విధానంపై సరైన సమాచారం లేకపోవడం ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రశ్నార్థకంగా మారుతోంది. గత ఎన్నికలలో ఓట్లు చెల్లకపోవడం వంటి పరిస్థితులు ఎదురైనా నేపథ్యంలో ఈసారి అలాంటి తప్పులు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందిఓటు వేయడం హక్కు...ఆ ఓటు చెల్లుబాటయ్యేలా వేయడం బాధ్యత. గతంలో జరిగిన పొరపాట్ల నుండి పాఠాలు నేర్చుకుని, ఈసారి ఒక్క ఓటు కూడా అవగాహన లోపంతో వృథా కాకుండా రాజకీయ పక్షాలు, అధికారులు, పట్టభద్రులు సమిష్టిగా కృషి చేయాలి. ప్రజాస్వామ్య విలువను కాపాడడానికి అవగాహనే తొలి అడుగు కావాలి.

పాఠశాలల్లో పెరటి తోటల పెంపకం

ప్రజాపక్షం/ తాడ్వాయి: మండలంలోని అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో వర్ష కాల ప్రారంభం నుంచే పెరటి తోటలు మరియు స్కూల్ గార్డెన్స్ పెంచాలని ఎమ్ ఇవో గడ్డి శ్రీనివాస్ పిలుపినివ్వగా అందరూ హెచ్ఎమ్‌లు స్పందించి ప్రతి పాఠశాలలో పెరటి తోటలు పెంచడం జరి గింది. లింగాల పాఠశాలలో గొంగూర, బీరకాయ, ఉల్లిగడ్డ, టమాట, వంకాయ వంటి కూరగాయలను పెంచుతూ వాటినె మద్యాహ్న భోజనంలోకి వాడుతున్నారు, విద్యార్థులు మొక్కలు నాటడం, కూరగా యలు పెంచడం, కోయడం, వంటి పనులు చేస్తు ఉండటం వలన శ్రమ పట్ల గౌరవం పెంచడానికి ఎంతగానో ఉప యోగ పడుతుందని లింగాల పాఠశాల మాదిరిగా అన్నీ పాఠశాలలో పెరటి తోటలు పెంచాలని ఎమ్ఇవో గడ్డి శ్రీని వాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లింగాల, బోటి లింగాల, అంకంపల్లి, కోడి శాల, ఇంద్రానగర్, కెజీబివి, ఎహెచ్ఎస్, గర్ల్స్ తాడ్వాయి,ఊరట్టం, వెంగళా పూర్, ఎలుబాక పాఠశాళ హెచ్ఎమ్ లను అభినందించారు.

పొంచి ఉన్న ప్రమాదం

ప్రజాపక్షం/ వాజేడు: ప్రజలకు సేవలం దించాల్సిన ప్రభుత్వ కార్యలయమే ప్రమా దాలకు నిలయంగా మారుతోంది. మం డల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో వైర్లు రహమాదకరంగా ఉండడంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ సమస్యపై సంబందిత అధికారులు దృష్టి సారించకపోవడంపై విమర్శలు వెల్లుత్తుతు న్నాయి. ఎంపీడీవో కార్యాలయానికి విద్యుత్ సరఫరా చేసే వైర్లను ప్రాంగణం లోని కానుగ చెట్టు మీదుగా ఏర్పాటు చేశారు, అయితే ఎంతో కాలంగా మరమ్మ త్తులకు నోచుకుపోవడంతో అక్కడక్కడ అ తుకులు వేసినట్లుగా కవిక్రమ్ ధావన్ తెలి యజేశారు.భారతదేశంలోని ప్రముఖ నిపి స్తున్నాయి. ప్ర మాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందే చర్యలు చేప ట్టడం అవసరమని, సంబందిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను మార్చడంతో పాటు, చెట్టుకు విద్యుత్ ప్రవ హిస్తున్న సమస్యను పరష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

కాంతమ్మ సేవలకు స్మరణ..

ప్రజాపక్షం/నెక్కొండ: జ్ఞాపకాలకు మర ణం లేదు.. ఆత్మీయతకు అంతం లేదు అన్నట్లుగా నర్సంపేట ఎంఎల్‌వి దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, జిల్లా ప్ర ధాన కార్యదర్శి బక్కి అశోక్, నెక్కొండ సర్పంచ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లావుద్యా తిరుమల్, పర్వతగిరి మాజీ జడ్పిటిసి బానోత్ సింగులాల్, సొసైటీ చైర్మన్లు మాదటి శ్రీనివాస్, ఆవుల శ్రీని వాస్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మా రెడ్డి ఇతర ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

సిఇసి జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలి

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం, రాస్తారోకో



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : భారత ప్రధాన ఎన్ని కల అధికారి జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, ఏఐఏడబ్ల్యూ, టీజీఎస్, ఎస్ఎ ఫ్ఐ, డివైఎఫ్ఐ, కెవిపిఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు హనుమకొండలోని అంబేద్కర్ చౌరస్తాలో అర గంట పాటు రాస్తారోకో చేసి సీఈఓ జ్ఞానేశ్వర్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. రామ్ నగర్ లోని సుందరయ్య భవన్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు జ్ఞానేశ్వర్ కుమార్ దిష్టి బొమ్మతో , ప్రదర్శన తీయడం జరిగింది. ఈ సందర్భంగా *టి. ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐ టియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి, కెవిపి ఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ లు మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ పేరుతో దేశంలోని 13 కోట్ల మంది ఓటర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించేందుకు సీఈఓ జ్ఞానేశ్వర్ సిద్ధమ య్యాడని తక్షణమే ఎస్ ఐ ఆర్ ప్రక్రియను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వి వీరన్న, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు రమాదేవి,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, డివై ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడుతున్న యువతపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్బంధ కాండను కొనసాగిస్తుందని అక్రమ అరెస్టులు కేసులతో విద్యార్థి, ప్రజా ఉద్యమాలను అనచాలని చూస్తుందని తక్షణమే ప్రభుత్వ ధమనకాండ ఆపాలని వారు డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరించా లని తమ హక్కులను కాపాడాలని నిరసనలు తెలియజేసే కేంద్రమైన జంతర్ మంతర్ ధర్నా చౌక్ ను ఉద్యమాలకు భయపడి బిజెపి ప్రభుత్వం దాన్ని ఎత్తివేయడాన్ని ఖండిస్తు న్నామని, తక్షణమే ఢిల్లీలోని జంతర్ మంతర్ ధర్నా చౌక్ ను నిరసన కేంద్రాలుగా పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జిల్లా నాయకులు బొట్లచక్రపాణి, ఓరుగంటి సాంబయ్య, జంపాల రమేష్, కారు ఉపేందర్, ఇస్లావత్ రవీందర్, బాబు, డి నరేష్, తార లతోపాటు ప్రజాసంఘాల నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుగా మార్చడం అభినందనీయం

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ వాజ్‌పాయ్ ఆలోచనతో, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ వెంకన్న తదితర అధికారుల సమన్వ యంతో బతుకమ్మ పండుగ అనంతరం నీటిలో నిమజ్జనం చేసి న పూలను సేకరించి సేంద్రియ ఎరువుగా మార్చే ప్రక్రియను నగరంలోని నాలుగు ప్రాంతాల్లో ప్రారంభిం చడం అభినందనీయమని సామాజికవేత్త, పర్యావరణ ప్రేమికుడు నిమ్మల శ్రీనివాస్ అన్నారు.ఇలాంటి కార్యక్ర మాలు నగర పరిశుభ్రతను మెరుగుపరచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడతాయని, భవిష్యత్తులో బతుకమ్మ పూల సేకరణ, కంపోస్టింగ్‌ను మరింత విస్తృత స్థాయిలో చేపట్టాలని ఆయన సూచించారు. తయారయ్యే కంపోస్టు ఎరువును నగరంలోని పార్కులు, మొక్కలు, పచ్చ దనం పెంపునకు వినియోగిస్తే ఈ కార్యక్రమానికి మరింత ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ పూలకు పండుగ అనంతరం కూడా పర్యావరణహితమైన నిమ్మల శ్రీనివాస్ ప్రశంసిం చారు. ఈ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టిన జిల్లా యంత్రాంగం, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులను శ్రీనివాస్ అభినందించారు.

డాక్టర్ బాత్రాస్ హోమియోపతి క్లినిక్ ప్రారంభించిన మాజీ కార్పొరేటర్



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హనుమకొండ నక్కల గుట్ట లోని మిత్ర లక్ష్మీ నారాయణ భవన్ లో శుక్రవారం డాక్టర్ బాత్రాస్ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో హోమియోపతి క్లినిక్ ను మాజీ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ ప్రారంభోత్సవం చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద హోమి యోపతి క్లినిక్ నెట్ వర్క్ కలిగిన డాక్టర్ బాత్రాస్ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో వరంగల్ లో శాస్త్రీయంగా నిరూపితమైన సురక్షితమైన హోమియోపతి క్లినిక్ లో వరంగల్ లో ప్రారం భించడం ఆనందంగా ఉందని డాక్టర్ సయ్యద్ ఇర్ఫాన్ హెడ్ మెడికల్ సర్వీసెస్ సౌత్ హెడ్ విక్రమ్ ధావన్ తెలియ జేశారు.భారతదేశంలోని ప్రముఖ హోమియోపతి వైద్య నిపుణులు ఒకరైన పద్మశ్రీ డాక్టర్ ముఖేష్ పాత్ర స్థాపించిన ఈ డాక్టర్ బాత్రాస్ భారత దేశంలో అనేక మార్పులు తీసు కొస్తూ ఆరోగ్యం పై ప్రత్యేకమైన హోమియోపతి మందు లను తయారు చేస్తూ అందుబాటులో ఉంచుతున్నారు డాక్టర్ బాత్రాస్ హెల్త్ కేర్ ద్వారా జుట్టు చర్మము అలర్జీ శ్వాసకోశ సమస్యలు సౌందర్య సంరక్షణకు సంబంధిం చిన హోమియోపతి చికిత్స తో పాటు ఆధునిక అంతర్జా తీయ సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలను అందుబా టులోకి తీసుకువస్తున్నారు.మాజీ కార్పొరేటర్ అభినవ్ భాస్కర్ మాట్లాడుతూ వరంగల్ ప్రజలకు డాక్టర్ బాత్రాస్ హోమియోపతి హెల్త్ కేర్ సేవలు అందుబాటులోకి తీసుకు రావడం అందులో తనను భాగస్వాములుగా చేర్చినందుకు ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రవిచంద్ర,డాక్టర్ విక్రమ్ ధావన్ తో పాటు డాక్టర్ బాత్రాస్ హెల్త్ కేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్ ప్రక్రియ వెంటనే రద్దు చేయాలి



ప్రజాపక్షం/ వరంగల్: ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను తొలగిస్తూ, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాలరాస్తున్నారని ఆరోపిస్తూ, భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఈసి) జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని, సర్ ప్రక్రియను రద్దు చేయాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్, ఏఐకేఎంఎస్, ఏఐయూకేఎస్, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శులు రాచర్ల బాల రాజు, చిర్ర సూరి, చుక్క మొగిలి, కిసాన్ సంఘటన, ఏఐకే ఎస్ఎస్ బాధ్యులు సుధామల్ల భాస్కర్, వల్లందాస్ కుమార్ డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) పిలుపు మేరకు శుక్రవారం వరంగల్‌లోని కాశిబుగ్గ సెంట ర్‌లో రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటర్లను ఓటరు జాబి తాల నుంచి తొలగించేందుకు కుట్ర జరుగుతోందని ఆరో పించారు. లేనిపక్షంలో విద్యార్థులు, యువకులు, రైతులు, ఇతర ప్రజాసంఘాలను కలుపుకొని ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్ర మంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు సింగతి సాంబయ్య, జక్కుల తిరుపతి, మైదంపాని, బండి వెంకటే శ్వర్లు, ఐతం నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే, ఇంకుడు గుంతల నిర్మాణాలు ప్రారంభం



ప్రజాపక్షం / వేలేరు : వేలేరు మండలకేంద్రంలో రెండో విడుత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదా రుల ఎంపికకు గ్రామస ర్పంచ్ బిల్ల యాదగిరి సర్వే ప్రారంబించగా శాలపల్లిలో గ్రామస ర్పంచ్ కూరపాటి అశోక్ గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.ఈసంధర్భంగా యాదగిరి మాట్లాడుతూ ఎంఎల్‌వి కడియం శ్రీహరి సహకారంతో వేలేరు గ్రామంలో అర్హులైన లబ్ధిదా రులకు ఇళ్లు అందేలా కృషిచేస్తానని తెలిపారు.ఈకార్యక్రమంలో పిఆర్ ఎఇ రూపావతి,హౌసింగ్ ఎఇ అభిలాష్ పాల్గొన్నారు.మరో వైపు శాలపల్లి గ్రామంలో వివిజి రామ్‌జి పథకంలో భాగంగా నీటి నిలువలకోసం ప్రతిఇంటికి ఇంకుడు గుంత నిర్మించాలనే లక్ష్యంతో సర్పంచ్ కూరపాటి అశోక్ సమక్షంలో పనులు ప్రారం బించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎర్రగొల్ల రమేష్,పంచాయితీ కార్యదర్శి విజయ్ తదితరులు పాల్గొన్నారు.


సర్వపిండి చర్చతో పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి ప్రచారం



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: వరంగల్..ఖమ్మం..నల్గొండ పట్టభ ద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి డాక్టర్ చింతం ప్రవీణ్‌కుమార్ వినూత్న పద్ధతిలో ప్రచారం కొనసాగిస్తున్నారు. తెలంగాణ సాంప్రదాయ పిండి వంటక మైన సర్వపిండిని ప్రచార వేదికగా చేసుకుని 'సర్వపిండిపై చర్చ' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ప్రజల్లోకి నేరుగా వెళ్ళి వారి సమస్యలపై తెలుసుకోవడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రవీణ్ కుమార్ తెలిపారు. గతంలో 'చాయ్ పే చర్చ' కార్యక్రమం ప్రజల్లో విస్తృతంగా చర్చకు దారితీసిన తరహాలోనే 'సర్వపిండిపై చర్చ' ద్వారా పట్టభద్రుల సమ స్యలను వెలుగులోకి తీసుకురావాలనుకుంటున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యారంగ సమస్యలు, పట్టభద్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, రాజకీయ అంశాలపై చర్చించి ప్రజల్లో అవగాహన కల్పించడమే ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు డాక్టర్ పాక శ్రీధర్, చింతం రాజే శ్వర్, జంగిలి దేవరాజ్, మట్ట దుర్గా ప్రసాద్, చింతల అనిల్, గోసుల ఆనంద్, తిరుపతి నాయక్, బోడకుంట్ల రవికుమార్, కెత్త జయశంకర్, చింతం అమర్‌వర్మ, వీరబత్తిని శ్యాంసుందర్, వడ్డే శ్రీనివాస్, రుద్ర శ్రీనివాస్, దీపక్ వరియల్, మేకల కార్తీక్, తదిత రులు పాల్గొన్నారు.

పేదింటి ప్రతిభకు పట్టం..

నలుగురు యువతకు ఘన సన్మానం



ప్రజాపక్షం/నెక్కొండ: పేదరికం ప్రతిభకు అడ్డుకాదని నిరూపిం చిన నలుగురు యువతను బంజ రుపల్లి సర్పంచ్, నెక్కొండ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు భూక్య రమేష్ రాథోడ్ ఘనంగా సన్మానించారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవర ణలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో వైద్య విద్యలో ఉన్నత స్థాయికి చేరిన ముగ్గురు యువతులతో పాటు అథ్లెటిక్స్‌లో ప్రతిభ చాటిన యువకుడిని అభినందించారు. వ్యవసాయ కూలీ ఒర్రె వీరన్న కుమార్తె భవాని ఎంబిబిఎస్ పూర్తి చేసి ఎండి పిడియా ట్రిక్స్ చదువుతుండగా, ఎల్ఐసి ఏజెంట్ బోడ కృష్ణ కుమార్తె స్నేహ ఎంబిబిఎస్‌లో సీటు సాధించింది. ఆటో డ్రైవర్ బోడ జితేందర్ కుమార్తె వెన్నెల బిడిఎస్‌లో ప్రవేశం పొందింది. గిరిజన కూలీ రక్కి వీరన్న కుమారుడు చరణ్ కళ్లెడలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో 5కె రన్నింగ్‌లో బహుమతి సాధించి ప్రతిభ చాటాడు. నిరుపేద కుటుం బాల నుండి వచ్చి విజయాలు సాధించిన యువతను పూలబొకేలు, శాలువాలతో సత్కరించిన రమేష్ రాథోడ్ వారి విజయాలు గ్రామా నికి గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర సుజాత రాజు, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

24వ వార్డులో స్మార్ట్ కార్డుల పంపిణీ



ప్రజాపక్షం/మెదక్: మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతిరాజు ప్రారంభించి, రేషన్ డీలర్ రమేష్తో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ప్రాధాన్యతను వివరిస్తూ, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్మార్ట్ కార్డులతో రేషన్ సేవలు మరింత సులభతరం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యశోద, స్వాతి, ఆరేటి యశోద, రాజు, సతీష్, వెంకటేష్‌తో పాటు పలువురు మహిళలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాపక్షం / పెద్ద శంకరంపేట : మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన బోయిని సంగమేశ్వర్ (31) బుధవారం తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గేదెను తీసుకెళ్తున్న క్రమంలో దొంగతనం ఆరోపణలు రావడం, గ్రామంలో పంచాయతీ నిర్వహించి రూ.50 వేల జరిమానా విధించాలని నిర్ణయించడంతో మనస్థాపానికి గురై ఈ ఘటనకు పాల్పడినట్లు మృతుడి అన్న బోయిని దత్తు ఫిర్యాదులో పేర్కొన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు



ప్రజాపక్షం / సంగారెడ్డి : ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు సంగీత పాండుతో కలిసి ఎస్ఐఆర్ 2026 ప్రక్రియ పురోగతిపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఓటరు జాబితా సంబంధించి అందే ప్రతి క్లైయిమ్ అభ్యంతరాన్ని నిర్దేశిత ప్రామాణిక కార్యాచరణ విదానం (ఎస్ఓపి)ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు. నవంబర్ 5వ తేదిలోగా ప్రక్రియను పూర్తి చేసి నవంబర్ 9న తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సంబంధించి ఏవైనా సమస్యలు అభ్యంతరాలు ,సూచనలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో గుర్తింపు పొందిన వివిద రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పోలీసు విధులు, పరికరాలపై విద్యార్థులకు అవగాహన



ప్రజాపక్షం/మెదక్: పోలీసు శాఖ విధులు, నేరాల నియంత్రణలో వినియోగించే పరికరాలు, ప్రజల భద్రత కోసం అందించే సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆయుధాలు, బాంబు నిర్వీర్య పరికరాలు, పోలీసు జాగిలాల పనితీరును విద్యార్థులకు వివరించారు. అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే తాకకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం డీఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ అత్యవసర సహాయం కోసం 112, బాలల రక్షణ కోసం 1098 హెల్ప్‌లైన్లను వినియోగించుకోవాలని తెలిపారు. సైబర్ నేరాలు, బాలల హక్కులు, పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాలో అప్రమత్తంగా ఉండాలని, నేరాల నివారణలో పోలీసులకు సహకరించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ కృష్ణమూర్తి, ఏఆర్ సిఐలు, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ముదిరాజులను బీసీ-ఏలో చేర్చవద్దు



ప్రజాపక్షం/నిజాంపేట: ముదిరాజ్ కులాన్ని బీసీడీ నుంచి బీసీఏలోకి మార్చే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని రజక సంఘం మెదక్ జిల్లా అధ్యక్షుడు సంగు స్వామి డిమాండ్ చేశారు. నిజాంపేటలో వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే బీసీఏలో ఉన్న 57 కులవృత్తుల కుటుంబాలకు ఈ నిర్ణయంతో అన్యాయం జరిగే ప్రమాదం ఉందన్నారు. తమ పిల్లలు విద్య, ఉద్యోగ అవకాశాల్లో నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీఏ రిజర్వేషన్లను 7 శాతం నుంచి 14 శాతానికి పెంచాలని కోరారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోకపోతే పెద్ద ఎత్తున నిరసనలు, రాస్తారోకోలు, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు రాజయ్య, నగేష్, బాలరాజ్, నర్సింలు, సాయి, బాలయ్య, పరశురాములు, యాదగిరి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేతో భూ వివాదాలకు చెక్ : ఆర్డీఓ రామకృష్ణ



ప్రజాపక్షం/శివ్వంపేట : ఎన్నో ఏళ్లుగా వివాదాలుగా ఉన్న భూ సమస్యలు ప్రభుత్వం నిర్వహించే రీ సర్వేతో భూ వివాదాలకు చెక్ పెట్టొచ్చని నర్సాపూర్ ఆర్డీఓ రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో తహశీల్దార్ కమలాద్రి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో రీసర్వేపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులందరు అధికారులు నిర్వహించే రీ సర్వేకు సహకరించాలని, అప్పుడే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. సర్వే అనంతరం ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించి రికార్డులు ఖరారు చేయడం జరుగుతుందని, ఎవరు కూడా ఆందోళన చెందవద్దని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడీ కిషన్, సర్పంచ్ గుణంగారి రాజు, ఉపసర్పంచ్ శ్రావణిప్రవీణ్‌గౌడ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా డిజెలు నిర్వహిస్తే కేసులు..



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్దిపేట కమిషనరేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమతి లేకుండా డిజెలు నిర్వహించడానికి అనుమతి లేదని,నిబంధనలను ఉల్లంఘించి డిజెలు నిర్వహించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట త్రీటౌన్ ఇన్స్పెక్టర్ టి లక్ష్మి బాబు తెలిపారు. శుక్రవారం మీడియాతో వారు మాట్లాడుతూ పోలీసుల అనుమతి లేకుండా డిజెలు నిర్వహించిన వారిపై ఇప్పటికే కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అయినప్పటికీ ఎవరైనా అనుమతులు లేకుండా డిజెలు నిర్వహించినా, ధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలిగించినా,శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కావున డిజె నిర్వాహకులు పోలీసుల సూచనలు,సంబంధిత నిబంధనలను తప్పని సరిగా పాటించాలని,అనుమతి లేకుండా డిజెలు నిర్వహించరాదని సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఇన్స్పెక్టర్ టి లక్ష్మి బాబు తెలిపారు. ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని కోరారు.

పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులు అరెస్ట్



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్దిపేట త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగదాంపల్లి లారీ అసోసియేషన్ పక్కన ఖాళీ స్థలంలో డబ్బులు పణంగా పెట్టి మూడు ముక్కల పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకొని అరెస్ట్ చేసినట్లు సిద్దిపేట త్రీటౌన్ ఇన్స్పెక్టర్ టి లక్ష్మి బాబు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ 22.10.2026న రాత్రి సిద్దిపేట పట్టణ పరిధిలోని రంగదాంపల్లి లారీ అసోసియేషన్ పక్కన కొందరు వ్యక్తులు డబ్బులు పణంగా పెట్టి పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందిందన్నారు. వెంటనే పోలీసు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని తనిఖీ చేయగా, పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులు పట్టుబడ్డారని తెలిపారు. పట్టుబడిన వ్యక్తులు 1)మహమ్మద్ ఆబిబ్ తండ్రిపేరు నయీముద్దీన్ (38) సిద్దిపేట,2) మహమ్మద్ హాజీ మలంగ్ బాబా తండ్రిపేరు గూడు సాబ్ (45) సిద్దిపేట, 3) బుర్గుల నవీన్ కుమార్ తండ్రిపేరు నర్సింలు(32)దుద్దెడ, 4) మహమ్మద్ ఇమ్రాన్ తండ్రి పేరు ఖాజా ఇబ్రహీం(28) సిద్దిపేట, 5) బండమీది వినోద్ తండ్రిపేరు సైలూ(32) దుద్దెడకు చెందినవారని తెలిపారు. వారి వద్ద నుంచి రూ.14,220 నగదు, పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు ఇన్స్పెక్టర్ లక్ష్మి బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన హెచ్చరిస్తూ, ఎవరైనా నిషేధిత పేకాట, జూదం లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, అలాంటి కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

సిద్దిపేట త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్...



ప్రజాపక్షం/సిద్ధిపేట అర్బన్: పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం సిద్ధిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఇన్‌స్పెక్టర్ టి లక్ష్మి బాబు తెలిపారు. సిద్ధిపేట పట్టణ కేంద్రంలోని క్రాంతి హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలు,పోలీసుల విధులు,శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర,ప్రజల రక్షణ కోసం పోలీసులు చేపట్టే చర్యల గురించి విద్యార్థులకు వివరించారు. పోలీసుల విధుల పట్ల అవగాహన కల్పించడం, పోలీస్ వ్యవస్థపై విద్యార్థుల్లో నమ్మకాన్ని పెంపొందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రాంతి హైస్కూల్ చైర్మన్ పి భగవాన్‌రెడ్డి,పాఠశాల డైరెక్టర్,ఉపాధ్యాయులు,విద్యార్థులు,త్రీటౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రుల చెంతకు చేర్చిన క్యూఆర్‌టీ సిబ్బంది



ప్రజాపక్షం/పాపన్నపేట : ఏడుపాయల పనదుర్గా మాత ఆలయానికి దర్శనానికి వచ్చి తప్పిపోయిన నాలుగేళ్ల బాలుడిని మెదక్ జిల్లా పోలీసుల క్యూ.ఆర్.టీ సిబ్బంది సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. బాన్సువాడకు చెందిన మోహన్, సంధ్య దంపతులు శుక్రవారం ఏడుపాయల అమ్మవారి దర్శనానికి వచ్చారు. ఈ క్రమంలో వారి నాలుగేళ్ల కుమారుడు మోక్షిత్ తప్పిపోయాడు. ఆలయ ప్రాంగణంలో బాలుడు ఒంటరిగా ఏడుస్తూ కనిపించడంతో అక్కడ విధుల్లో ఉన్న మెదక్ క్యూ.ఆర్.టీ సిబ్బంది వెంటనే స్పందించి బాలుడిని చేరదీశారు. అనంతరం బాలుడి వివరాలను తెలుసుకుని తల్లిదండ్రులను గుర్తించి, వారి చెంతకు చేర్చేందుకు చర్యలు తీసుకున్నారు. తమ కుమారుడు సురక్షితంగా తిరిగి దొరకడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. రద్దీ ప్రదేశాల్లో చిన్నారుల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, పిల్లలను ఒంటరిగా వదిలిపెట్టవద్దని సూచించారు. విధి నిర్వహణలో సమయస్ఫూర్తితో స్పందించి బాలుడికి భద్రత కల్పించిన క్యూ.ఆర్.టీ సిబ్బందిని అభినందించారు.

కేత్ బచావో అభియాన్ అవగాహన సదస్సు మండల వ్యవసాయ అధికారి



ప్రజాపక్షం/ అల్లాదుర్గం: మండల పరిధిలో గల చేవెళ్ల గ్రామ రైతు వేదిక కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ అధికారి నెలవంక ఆధ్వర్యంలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేల పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, సమతుల్య ఎరువుల యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయం, పంట అవశేషాల నిర్వహణ, పంటల వైవిధ్యీకరణ, నీటి సంరక్షణ మరియు సుస్థిర వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని, పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు లక్ష్మి , నవీన్, విట్టల్ రావు, ఆత్మ కమిటీ సిబ్బంది కిరణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇల్లు తనిఖీ చేసిన జిల్లా అధికారులు

ప్రజాపక్షం/రేగోడు: మండల కేంద్రంలోని కొత్వాల్ పల్లి గ్రామంలో శుక్రవారం జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఉపేందర్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు అర్హులకే అందాలని నిబంధన ప్రకారం నిర్మించుకోవాలని అధికారి ఉపేందర్ అన్నారు ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించారు అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని తెలిపారు మొదటి విడత ఇందిరమ్మ అవగాహన లేక నిర్మాణాలు వెనుకబడిపోతున్నాయని నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు ఇండ్ల పరిశీలనలో హౌసింగ్ ఏఈ అందుబాటులో లేరు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ ఉప సర్పంచ్ భాస్కర్ నారాయణ, గ్రామ కార్యదర్శి ఫరీన్, నాయకులు అమృత తదితరులు ఉన్నారు

బాలికపై అఘాయిత్యం ఘటనతో ఉలిక్కిపడ్డ సిద్దిపేట

ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట : సిద్దిపేట జిల్లా ధూల్మిట్ట మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికను పలు గ్రామాలకు చెందిన ముగ్గురు మైనర్లతో సహా నలుగురు వ్యక్తులు అఘాయిత్యం ఘటనతో జిల్లా వ్యాప్తంగా చర్చ మొదలైయింది. నాలుగు నెలల కిందట నుండి జరుగుతున్న వ్యవహారం దసర రోజు బయటపడింది. దీనిపై మద్దూరు పోలీసులకు బాదితురాలి తరుపున వచ్చిన ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చింది. మూడు నాలుగ నెలలుగా నడుస్తున్న ఈ ఘటన వ్యవహారం లావాదేవిలతో కప్పాలని చూసిన , చివరకు ఇలా బయటకు వచ్చిందని ప్రజలు చర్చించుకుటున్నారు. ఈ ఏడుగురిపై ఫోక్సోకేసును నమోదు చేసి, అరెస్టు చేసినట్లు, వారిని జుడీషియల్ రిమాండ్‌కి తరలించినట్లు, మద్దూరు పోలీసులు శుక్రవారం 5



గంటల ప్రాంతంలో పత్రిక ప్రకటన ద్వార తెలిపారు. ఇందులో హూస్నాబాద్ ఏసిపి పర్యవేక్షణలో రాపిడ్ కిట్ సహాయంతో (డ్రగ్స్ టెస్టు జరపగా నిందితులు డ్రగ్స్ సేవించినట్లు తేలలేదని చేర్యాల సీఐ బానోత్ రమేష్ నాయక్ వెల్లడించారు. దింతో మైనర్ బాలికపై అఘాయిత్యం కేసులో కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా పోలీసుల ఎంక్వరీలో తెలిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాలికకు మత్తు పదార్థాలతో ఇలాంటి ఘాతకానికి పాల్పడినట్లు బాదితురాలి బందువులు, స్థానికులు సమాచారం. కాని దానికి పూర్తి విరుద్ధంగా పోలీసుల పత్రిక ప్రకటన ఉంది. మత్తు పదార్థాల మాయలో యువత, అక్రమ మార్గాల్లో మైనర్లు పడొద్దు అని, పదేపదే ప్రభుత్వం చెబుతున్నా, క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో మాత్రం పోలీస్ యాత్రాగం నిర్లక్ష్యం కొట్టోచిన్నట్లు కనబడుతోంది. తూతూ మంత్రంగా పెట్రోలింగ్ చేస్తూ, మరికొన్నిచోట్ల చూసిచూడనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఇలాంటి ఘటనలు పునరావృత్తం జౌతున్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో తల్లిదండ్రులపర్యవేక్షణ, పోలీసుల నిఘా ఎక్కడ కానరావడం లేదు.

పాత కక్షలతో హత్య.. ఏడుగురికి జీవిత ఖైదు

మెదక్ జిల్లా ఎస్పి డి వి శ్రీనివాసరావు

ప్రజాపక్షం/నిజాంపేట: పాత కక్షల నేపథ్యంలో యువకుడిని హత్య చేసిన కేసులో ఏడుగురు నిందితులకు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి నీలిమ జీవిత ఖైదు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించిందని మెదక్ జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు తెలిపారు. ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. నిజాంపేట మండలం రాంపూర్ గ్రామానికి చెందిన జిల్లా నరసింహులు గౌడ్ (28)ను 2020 మే 22న పాత కక్షలతో దాడి చేసి హత్య చేసినట్లు కేసు నమోదైంది. అప్పటి నుంచి పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి, న్యాయస్థానంలో బలమైన సాక్ష్యాధారాలు సమర్పించారు. దీంతో నేరం నిరూపితం కావడంతో ఏడుగురు నిందితులకు శిక్ష పడింది. నిందితులు యాదారం నాగరాజు గౌడ్, బండారం లక్ష్మి నారాయణ గౌడ్, బండారం నాగరాజు గౌడ్, బండారం నవీన్ గౌడ్, బండారం గణేష్ గౌడ్, యాదారం శేఖర్ గౌడ్, యాదారం రమేష్ గౌడ్‌లకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు అభినందించారు.

అన్నప్రాసన వేడుకలో నాగ రమేష్

ప్రజాపక్షం/మంగపేట : ములుగు జిల్లా మంగపేట మండలం అక్కినేపల్లి మల్లారం గ్రామంలోని ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ మాజీ సభ్యులు రాజమళ్ళ సుకుమార్ కుమారుడు అయినా దేవిక్ నందన్ అన్న ప్రాసన వేడుకకు శ్రీరామ కృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ ని ఆహ్వానించగా సుకుమార్ ఆహ్వానం మేరకు శుక్రవారం వారి స్వగృహానికి విచ్చేసి చిరంజీవి దేవిక్ నందన్ ను బాడిశ నాగ రమేష్ నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వధించారు. ఈ కార్యక్రమం లో కర్రి శ్రీను సాంబశివారావు, మునిగేల సాంబుల్, భాస్కర్, రూప భద్రయ్య, కొమరాం పుల్లారావు, మునిగేల నరేష్ బియ్యని శ్రీను పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ పాలకవర్గానికి సన్మానం

**ప్రజాపక్షం/టేకుమట్లఃఃః

దీపావళి బోనస్ హక్కును సాధించిన ఎఐటియుసి

గనులు, డిపార్ట్మెంట్లపై మెంబర్ షిప్‌ను ప్రారంభించిన ఎఐటియుసి నాయకులు

ప్రజాపక్షం/పెద్దపల్లి : సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లో వివిధ గనులు, డిపార్ట్మెంట్లపై సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆధ్వర్యంలో ఎఐటియుసి యూనియన్ మెంబర్ షిప్ కోసం సంతకాలసేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని ఆ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను లు పేర్కొన్నారు.శుక్రవారం వారు అన్ని గనులు, డిపార్ట్మెంట్లలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ దేశంలోని ప్రధాన జాతీయ కార్మిక సంఘాలు జెబిసిసిఐ సభ్యుడిగా కోల్ ఇండియా యాజమాన్యం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఈ సంవత్సరానికి 1,10, 250 రూపాయలు బోనస్ చెల్లించేందుకు అగ్రిమెంట్ చేయడం జరిగిందని , సదరు బోనస్‌ను నవంబర్ లో దీపావళి పండుగ ముందు చెల్లిస్తారని వారు పేర్కొన్నారు. సింగరేణి లో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఎఐటియుసికి సహకరిస్తూ బోనస్ పొందబోయే ప్రతి కార్మికుడు యూనియన్ భవిష్యత్తు కార్యక్రమాల నిర్వహణ కోసం 500 రూపాయలు చొప్పున మెంబర్ షిప్ కోసం సంతకాలు చేయాలని వారు కోరారు. దేశ మంతా 1965 నుంచి బోనస్ తీసుకుంటున్నా , సింగరేణిలో మాత్రం 1963 నుంచి బకాయిలతో సహా బోనస్ ఇప్పించిన మహానుభావుడు కామ్రేడ్ విఠల్ రావు గారు , కామ్రేడ్ ఎం.కొమురయ్య గారు అని వారు పేర్కొన్నారు. అప్పటినుంచి సింగరేణి కార్మికులు బోనస్ సాధించి నప్పుడల్లా ప్రేమతో ఎఐటియుసి యూనియన్‌కి మెంబర్ షిప్ (యూనియన్ సభ్యత్వం) ఇవ్వడం సాంప్రదాయంగా వస్తున్నదని,దాన్ని కొనసాగిస్తూ సహకరించాలని, కార్మికులు ఇచ్చిన మెంబర్ షిప్ పాలకవర్గ కార్మిక సంఘాల లాగా దుర్వినియోగం చేయకుండా కార్మిక వర్గ ప్రయోజనాల కోసం ఉద్యమాల కోసం ఖర్చు పెడుతున్నామని, కనుక కార్మిక సోదరులు,సోదరీమణులు ఎఐటియుసి యూనియన్‌కు మెంబర్ షిప్ కోసం సంతకాలు అధిక సంఖ్యలో చేయాలని వారు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షుడు సంకె అశోక్, బోగ సతీష్ బాబు, సహాయ కార్యదర్శి మాదన మహేష్, బ్రాంచి నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి,సిద్దమల్ల రాజు,దొంత సాయన్న, ఎం.చక్రపాణి, చెప్యాల భాస్కర్,సిర్ర మల్లికార్జున్, బిట్టి వెంకటేశ్వర్లు, ఫిట్ కార్యదర్శులు మానాల శ్రీనివాస్,పొన్నాల వెంకటయ్య,కారంపూరి వెంకన్న,గుర్రం ప్రభుదాస్,నాయిని శంకర్,గొడిశల నరేశ్,దాసరి శ్రీనివాస్,బలుసు రవి,ఊరడి అంజన్న తదితరులు పాల్గొన్నారు.



మంత్రి శ్రీధర్ బాబును కలిసిన సర్పంచ్

ప్రజాపక్షం/ముత్తారం : తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం జిల్లెల పల్లి గ్రామ సర్పంచ్ గడ్డం రాజేశం,ఉప సర్పంచ్ జెన్నె శ్రీవాణిప్రవీణ్ తోపాటు ప్రజా ప్రతినిధులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.గ్రామాభివృద్ధికి అవసరమైన చర్యలు వెం టనే చేపట్టాలని వారు ఈ సందర్భంగా మం త్రికి వినతిపత్రం అందజేశారు.గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ,జిల్లెలపల్లి గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులంతా ఐక్యంగా ముందుకు సాగాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

పోలీస్‌లను ఆశ్రయించిన ప్రేమ జంట


ప్రజాపక్షం / గన్నేరువరం : గన్నేరువరం మండల కేంద్రానికి చెందిన రామంచ లక్ష్మణ్(26) హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లికి చెందిన బొంత సౌమ్య (23) గత కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. ఇద్దరు కులాలు వేరు కావడంతో పెద్దలు ఒప్పుకోరని శుక్రవారం ఉదయం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం జంగిరెడ్డిపల్లి రామలింగేశ్వర ఆలయంలో పెళ్లి చేసుకున్నారు. అనంతరం తమ పేరెంట్స్ నుంచి ప్రాణభయం ఉందని రక్షణ కల్పించాలని కోరుతూ గన్నేరువరం పోలీసులను ఆశ్రయించారు. పేరెంట్స్‌ని పిలిపించి పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు.

రామగుండంలో నగర రాజభాష అమలు

ప్రజాపక్షం/గోదావరిఖని : రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన నగర రాజభాషా అమలు కమిటీ సమావేశం శుక్రవారం పరిపాలనా భవనం మొదటి అంతస్తులోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి కేంద్రీయ విద్యాలయం, ఆదాయపు పన్ను శాఖ, భారతీయ స్టేట్ బ్యాంక్, సీఐఎస్ఎఫ్, హెచ్‌పీసీఎల్, ఐటీసీఎల్, భారతీయ జీవిత బీమా సంస్థ,యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్,కెనరా బ్యాంకులకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.ముందుగా రామగుండం,తెలంగాణ ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఫైజ్ తయ్యబ్‌ను సభ్య కార్యాలయాల ప్రతినిధులకు పరిచయం చేశారు. అనంతరం సభ్య కార్యదర్శి అధ్యక్షుడితో పాటు సభ్య కార్యాలయాల ప్రతినిధులకు స్వాగతం పలికారు. ఎన్‌టిపిసి మానవ వనరుల విభాగాధిపతి సాగర్ రంజన్ సాహు మాట్లాడుతూ, నగర రాజభాషా అమలు కమిటీ సమావేశాల ప్రాధాన్యతను వివరించారు. రాజభాషా శాఖ నిబంధనల ప్రకారం సంవత్సరానికి రెండు సార్లు సమావేశాలు నిర్వహించడం తప్పనిసరి అని తెలిపారు. తదుపరి సమావేశానికి సభ్య కార్యాలయాల అధిపతులు తప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హిందీలో వచ్చిన ఉత్తరాలకు హిందీలోనే సమాధానాలు ఇవ్వాలని, ఆన్‌లైన్‌లో త్రైమాసిక నివేదికలను సమర్పించాలని, నిర్దేశించిన 60 శాతం లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. రాజభాషా అమలులో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే రామగుండం ఎన్‌టిపిసి రాజభాషా అధికారిని సంప్రదించి సహాయం పొందవచ్చని తెలిపారు.

వెంకట్రావు పల్లె గ్రామంలో బెల్టు షాపులు బంద్

ప్రజాపక్షం/ఇల్లంతకుంట: మద్యం వద్దు అంటు గ్రామ యువత గ్రామ ప్రజల భవిషత్తు దృష్టిలో పెట్టుకొని బెల్టు షాపులు బంద్ అని నిర్ణయం తీసుకోవటం జరిగిందని సర్పంచ్, పాలక వర్గ సభ్యులు అన్నారు. గ్రామంలో యువత చెడు వేదనలకు దూరంగా ఉండాలని, మద్యానికి బానిస కాకుండా బంగారు భవిషత్తును భావితరాలకు అందించేలా అందరూ కృషి చెయ్యాలని సర్పంచ్, పాలక వర్గ సభ్యులు నిర్ణయం తీసుకుంటూ తీర్మానించటం జరిగిందన్నారు. బతుకమ్మ, దసరా పండుగ వాతావరణంలో రాత్రి వరకు మద్యం అమ్మకాలతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు, అలాగే బెల్టు షాపుల ముందు మద్యం కోసం వచ్చిన వాళ్ళు రోడ్డు పై ద్విచక్ర వాహనాలు నిలువేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని గ్రామ సర్పంచ్, పాలక వర్గం దృష్టికి తీసుకాచారన్నారు. అందుకే గ్రామంలో పూర్తిగా మద్యం అమ్మకాలు (బెల్టు షాపులు) బంద్ చెయ్యాలని తీర్మానం చేసి ఎక్స్ సైజ్ సిఐకి వినతి పత్రం ఇవ్వటం జరిగిందన్నారు. గ్రామంలో మద్యం అమ్మకపు దారులు సహకరించగలరని సర్పంచ్, పాలకవర్గ సభ్యులు కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, చల్ల నవీన్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ అనగోని అవినాష్ గౌడ్ మరియు వార్డు సభ్యులు నర్సింగోజు పద్మ, మంద అనిల్ కుమార్, మంద బాలయ్య, మామిండ్ల శ్రీవాణి, జెట్టి నాగరాజు ఉన్నారు.



ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మె

టిఎన్‌జిఓస్ పెద్దపల్లి జిల్లా సంఘీభావం

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద చేపట్టిన నిరవధిక సమ్మెకు టీఎన్జీవోస్ యూనియన్ పెద్దపల్లి జిల్లా పూర్తి సంఘీభావం ప్రకటించింది.ఈ సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో జిల్లా అధ్యక్షులు, ఉద్యోగుల జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులు,యూనిట్ కార్యవర్గ సభ్యులు సమ్మె ప్రాంగణానికి చేరుకొని ఉద్యోగులకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బొంకూరి శంకర్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందించడంలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు.గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజారోగ్య పరిరక్షణలో వారు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. అలాంటి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుకూల దృక్పథంతో పరిశీలించి,వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగులను క్రమబద్ధీకరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని,మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, ఉద్యోగులందరికీ ఆరోగ్య పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఉద్యోగులకు తగిన గుర్తింపు, న్యాయం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.యూనియన్ పెద్దపల్లి జిల్లా సెక్రెటరీ అయిరెడ్డి సందీప్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు న్యాయమైనవని, వారి డిమాండ్ల సాధన కోసం ఉద్యోగ సంఘాలన్నీ ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉద్యోగుల కష్టాలను,వారి కుటుంబాల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో టీఎన్జీవోస్ యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని, ఉద్యోగుల న్యాయమైన పోరాటానికి తమ సంఘం మద్దతు కొనసాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగుల డిమాండ్లకు సంఘీభావం తెలియజేస్తూ, ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి, సంఘ భాద్యులు ఆడెపు శ్రీనివాస్, వీరగోని శ్రీనివాస్,మహేందర్ రెడ్డి, శ్రీధర్,ప్రవీణ్,ప్రేమ్ సాగర్,రవి,రాజేష్, లక్ష్మణ్,రమేష్,మధు,మహేందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక అక్షరాస్యత, సైబర్ భద్రతపై అవగాహన సదస్సు

ప్రజాపక్షం/ముత్తారం : ముత్తారం మండలం ఇప్పలపల్లి గ్రామంలో కేడీసీసీ బ్యాంక్ ముత్తారం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యత, సైబర్ భద్రతపై ఖాతాదారులు,రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ వి. బి. ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఖాతాదారులందరూ కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలైన పి.ఎం.జె.జె బి.వై (రూ. 436), (రూ.20) ప్రీమియంలు చెల్లించి,రూ.4 లక్షల వరకు బీమా పరిహారం పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రస్తుత డిజిటల్ కాలంలో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని,ఎవరికీ ఓటీపీ,సీవీవీ, ఏటీఎం పిన్ వివరాలు చెప్పకూడదని ఆయన హెచ్చరించారు.వాట్సాప్‌లో వచ్చే అపరిచిత లింకులు, ఏపీకే ఫైళ్లను క్లిక్ చేయవద్దని సూచించారు. బ్యాంకులో పంట రుణాలు,ఇతర లోన్లు ఉన్నవారు సకాలంలో చెల్లించి,పాత పంట రుణాలను వెంటనే రెన్యూవల్ చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ తాని ప్రభాకర్,ఉప సర్పంచ్ కొంతం కల్పన,పంచాయతీ కార్యదర్శి,వార్డు సభ్యులు,రైతులు,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి పనులకు శ్రీకారం

ప్రజాపక్షం/అంతర్గాం : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎక్లాస్‌పూర్ గ్రామంలో వడ్డేపల్లి స్వరూప–కుమార్ దంపతుల ఇందిరమ్మ ఇంటి స్లాబ్ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ జూపాక మమతా శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జూపాక మమతా శ్రీనివాస్ మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతగానో దోహదపడుతోందని పేర్కొన్నారు.సొంత ఇంటి నిర్మాణం ముందుకు సాగుతుండటంతో లబ్ధిదారుల కుటుంబంలో ఆనందం నెలకొందన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంపై లబ్ధిదారులు వడ్డేపల్లి స్వరూప–కుమార్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు బరుపటి తిరుపతి మాట్లాడుతూ, ప్రజా పాలనలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే అండగా ఉంటారని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి,వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్, వార్డు సభ్యుడు పొట్ట సాగర్,లబ్ధిదారుల కుటుంబ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

భూతీ బచావో కార్యక్రమం

ప్రజాపక్షం/అంతర్గాం : సాగు భూమి సంరక్షణే లక్ష్యంగా పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ముద్దిర్యాల గ్రామంలో శుక్రవారం భూతీ బచావో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధికారులు రైతులకు పలు సూచనలు చేశారు. సాగు భూముల భూసారం కాపాడటానికి రైతులు పశువుల ఎరువు, సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు వాడాలని,లేదా యాసంగిలో పప్పు ధాన్యాల సాగు చేయాలని తెలియజేశారు.పంట అనంతరం వరి కొయ్యలను కానీ, పత్తి, ఇతర పంట వ్యర్థాలను కాల్చకుండా భూమిలో కలియదున్ని ఎరువుగా మార్చుకోవాలని సూచించారు. దీనివల్ల భూమి సారవంతంగా మారడంతోపాటు పర్యావరణ కాలుష్యం కూడా తగ్గుతుందని వివరించారు. ప్రస్తుతం ఎల్ నినో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులు యాసంగిలో వరి పంటకు బదులుగా నీరు తక్కువ అవసరమయ్యే పప్పుధాన్యాలు,నూనెగింజలు, కూరగాయలు,ఆయిల్ పామ్, పశు గ్రాసం వంటి పంటలను సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముక్కెర రాజమౌళి, ఏ.ఓ సతీష్,ఏ.ఈ.ఓ శరణ్య,కార్యదర్శి సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్,గ్రామ రైతులు పాల్గొన్నారు.